10 లక్షల కోట్లు ఉఫ్

స్టాక్ మార్కెట్‌కు మిడిల్‌ఈస్ట్ దెబ్బ

సెన్సెక్స్ 1,769, నిఫ్టీ 547 పాయింట్లు లాస్

ముంబై, అక్టోబర్ 3: దేశీయ స్టాక్ మార్కెట్లకు మిడిల్‌ఈస్ట్ దెబ్బ గట్టిగా తగిలింది. ఇజ్రాయెల్‌పై ఇరాన్ క్షిపణుల దాడి మదుపరులను భయాందోళనలకు గురిచేసింది. అసలే సూచీలు ఆల్‌టైమ్ హైకి చేరిన దగ్గర్నుంచి లాభాల స్వీకరణ దిశగా అడుగులు వేస్తున్న ఇన్వెస్టర్లను ప్రస్తుతం పశ్చిమాసియాలో నెలకొన్న యుద్ధ మేఘాలు మరింతగా ప్రభావితం చేశాయి. ఈ క్రమంలోనే గురువారం పెద్ద ఎత్తున పెట్టుబడుల ఉపసంహరణలకు దిగారు. దీంతో ఈక్విటీలకు వరుసగా నాల్గో రోజూ నష్టాలు తప్పలేదు. బాంబే స్టాక్ ఎక్స్ఛేంజ్ (బీఎస్ఈ) ప్రధాన సూచీ సెన్సెక్స్ 1,769.19 పాయింట్లు లేదా 2.10 శాతం దిగజారి మూడు వారాల కనిష్ఠాన్ని తాకుతూ 82,497.10 వద్దకు పరిమితమైంది. గత నెల సెప్టెంబర్ 11 తర్వాత సూచీకి ఇదే అత్యల్ప స్థాయి. ఇక ఒకానొక దశలోనైతే 1,832.27 పాయింట్లు కోల్పోయింది. సెన్సెక్స్‌లోని 30 షేర్లలో జేఎస్‌డబ్ల్యూ స్టీల్ తప్ప మిగతావన్నీ నష్టాలనే మూటగట్టుకోవాల్సి వచ్చింది. మరోవైపు నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ (ఎన్ఎస్ఈ) సూచీ నిఫ్టీ కూడా దారుణంగా తగ్గింది. 546.80 పాయింట్లు లేదా 2.12 శాతం కూలింది. చివరకు 25,250.10 వద్ద స్థిరపడింది.

ఆరంభం నుంచీ..

మంగళవారం రాత్రి ఇజ్రాయెల్‌పై ఇరాన్ క్షిపణుల దాడి జరిగిన నేపథ్యంలో ఊహించినట్టుగానే గురువారం ఉదయం ఆరంభం నుంచే సూచీలు నష్టాల్లోకి జారుకున్నాయి. బుధవారం గాంధీ జయంతి కారణంగా దేశీయ మార్కెట్లకు సెలవు. దీంతో ఆ ప్రభావం మరుసటి రోజు ట్రేడింగ్‌లో స్పష్టంగా కనిపించింది. విదేశీ సంస్థాగత మదుపరులు (ఎఫ్ఐఐ) తమ పెట్టుబడులను భారతీయ మార్కెట్ల నుంచి వెనక్కి తీసుకుంటూనే ఉండటం, మిడిల్‌ఈస్ట్ ఉద్రిక్తతలతో పెరిగిన ముడి చమురు ధరలు, ఫ్యూచర్స్ అండ్ ఆప్షన్స్ (ఎఫ్అండ్‌వో) సెగ్మెంట్‌పై మార్కెట్స్ రెగ్యులేటర్ సెబీ తెచ్చిన కఠిన నిబంధనలు సైతం మార్కెట్ సెంటిమెంట్‌ను దెబ్బ తీశాయని నిపుణులు ట్రేడింగ్ సరళిని విశ్లేషిస్తున్నారు. ఇక సెన్సెక్స్‌లో ఎల్అండ్‌టీ, రిలయన్స్ ఇండస్ట్రీస్, యాక్సిస్ బ్యాంక్, ఏషియన్ పెయింట్స్, టాటా మోటర్స్ షేర్లు భారీగా నష్టపోయాయి. బీఎస్ఈ మిడ్‌క్యాప్ 2.27 శాతం, స్మాల్‌క్యాప్ 1.84 శాతం చొప్పున క్షీణించాయి. రంగాలవారీగా రియల్టీ (4.49 శాతం), క్యాపిటల్ గూడ్స్ (3.18 శాతం) అత్యధికంగా నష్టపోయాయి.

సెన్సెక్స్ టాప్-10 నష్టాలు

2024 జూన్ 4	4,389.73
2020 మార్చి 23	3,934.72
2020 మార్చి 12	2,919.26
2020 మార్చి 16	2,713.41
2022 ఫిబ్రవరి 24	2,702.15
2024 ఆగస్టు 5	2,222.55
2020 మే 4	2,002.27
2020 మార్చి 9	1,941.67
2021 ఫిబ్రవరి 26	1,939.32
2024 అక్టోబర్ 3	1,769.19

పతనానికి ప్రధాన కారణాలు

- మిడిల్‌ఈస్ట్‌లో ఉద్రిక్తకర పరిస్థితులు
- ఎఫ్అండ్‌వోపై సెబీ కఠిన నిబంధనలు
- మదుపరుల లాభాల స్వీకరణ వైఖరి
- తరలిపోతున్న విదేశీ పెట్టుబడులు
- పెరిగిపోతున్న ముడి చమురు ధరలు
- అంతర్జాతీయ మార్కెట్ల నష్టాలు

14న హ్యుందాయ్ ఐపీవో!

ఈ నెల 14న హ్యుందాయ్ మోటర్ ఇండియా లిమిటెడ్ పబ్లిక్ ఇష్యూ రావచ్చని సమాచారం. దేశ చరిత్రలోనే మునుపెన్నడూ లేనివిధంగా భారీ ఇనీషియల్ పబ్లిక్ ఆఫర్ (ఐపీవో)కు ఈ దక్షిణ కొరియా ఆటో దిగ్గజం సిద్ధమైన విషయం తెలిసిందే. ఏకంగా రూ.25,000 కోట్లతో వస్తున్నది మరి.

వెలవెలబోతున్న రూపాయి

- డాలర్ ముందు నానాటికీ డీలా
- ఒక్కరోజే 14 పైసలు పతనం
- గత 5 రోజుల్లో 38 పైసలు క్షీణత

రూపాయి మారకం విలువ అంతకంతకూ పడిపోతున్నది. ఫారెక్స్ మార్కెట్‌లో డాలర్ ముందు ఏమాత్రం నిలదొక్కుకోలేక రోజుకింత చతికిలపడుతున్నది. గురువారం ఒక్కరోజే 14 పైసలు కోల్పోయిన దేశీయ కరెన్సీ.. గత 5 రోజుల్లో 38 పైసలు క్షీణించడం గమనార్హం. ప్రస్తుతం 83.96 వద్ద స్థిరపడగా, ఒకానొక దశలో 84 మార్కుకు దిగజారింది. కాగా, భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతలతో పెరుగుతున్న ముడి చమురు ధరలు ప్రభావితం చేస్తున్నట్టు ఫారెక్స్ ట్రేడర్లు తాజా సరళిని విశ్లేషిస్తున్నారు. స్టాక్ మార్కెట్ల భారీ పతనం, దూరమవుతున్న విదేశీ పెట్టుబడులు సైతం దెబ్బతీస్తున్నట్టు వారు పేర్కొంటున్నారు.

లక్షల కోట్ల సంపద ఆవిరి

స్టాక్ మార్కెట్ల భారీ నష్టాల నడుమ మదుపరుల సంపద కూడా పెద్ద ఎత్తునే కరిగిపోయింది. ఈ ఒక్కరోజే దాదాపు రూ.10 లక్షల కోట్ల మేర హరించుకుపోయింది. బీఎస్ఈ నమోదిత సంస్థల మార్కెట్ విలువ రూ.9,78,778.57 కోట్లు దిగజారి రూ.4,65,07,685.08 కోట్లకు పరిమితమైంది. మొత్తంగా గడిచిన నాలుగు రోజుల్లో సుమారు రూ.15 లక్షల కోట్ల మదుపరుల సంపద ఆవిరైపోవడం గమనార్హం.

బిగ్‌'సి'లో దసరా ధమాకా

హైదరాబాద్, అక్టోబర్ 3: బిగ్'సి' 'దసరా ధమాకా' ఆఫర్లను అందుబాటులోకి తీసుకొచ్చింది. ఈ సందర్భంగా కంపెనీ ఫౌండర్, సీఎండీ బాలు చౌదరి మాట్లాడుతూ..ప్రస్తుత పండుగ సీజన్‌లో మొబైల్ కొనుగోలు చేసిన వారికి నాలుగు ఆకర్షణీయమైన ఆఫర్లను అందిస్తున్నామన్నారు. ప్రతి మొబైల్ కొనుగోలుపై రూ.10 వేల వరకు మొబైల్ ప్రొటెక్షన్ ఉచితంగా అందిస్తున్నట్లు, అలాగే రూ.10 వేల వరకు తక్షణ క్యాష్ బ్యాక్, రూ.5,999 వరకు విలువైన ఖచ్చితమైన బహుమతితోపాటు ఎలాంటి వడ్డీ, డౌన్‌పేమెంట్ లేకుండానే మొబైల్ కొనుగోలు చేసే అవకాశాన్ని కూడా కస్టమర్లకు అందిస్తున్నట్లు చెప్పారు. వీటితో పాటు ఒప్పో మొబైల్‌ను కొనుగోలు చేసిన వారు లక్కీ డ్రా ద్వారా రూ.10 లక్షలు నగదు గెలుచుకునే అవకాశం కూడా కల్పించింది.

20 వేల మెగావాట్ల గ్రీన్ ఎనర్జీ: భట్టి

హైదరాబాద్, అక్టోబర్ 3 (నమస్తే తెలంగాణ): రాష్ట్రంలో 2030 నాటికి 20 వేల మెగావాట్ల గ్రీన్‌ఎనర్జీని ఉత్పత్తి చేయాలన్న లక్ష్యంగా ముందుకెళ్తున్నామని, సెమీకండక్టర్ల పరిశ్రమల ఏర్పాటుకు ఇక్కడ మంచి అవకాశాలు ఉన్నాయని ఉపముఖ్యమంత్రి, ఇంధనశాఖ మంత్రి భట్టి విక్రమార్క చెప్పారు. జపాన్ పర్యటనలో భాగంగా ఆయన గురువారం ప్రముఖ సెమీకండక్టర్ల సంస్థ రోహ్మ్‌ను సందర్శించారు.

నేడే బ్రహ్మాండమైన విడుదల

సంధ్య 35 ఎంఎం ఎ/సి - ఆర్‌టిసి క్రాస్ రోడ్స్
11.00, 2.00, 6.00, 9.00
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND

PVR పెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 1.50 PM
PVR నెక్సస్ మాల్-కూకట్‌పల్లి 5.15PM
PVR ఇన్‌ఆర్బిట్‌మాల్-మాదాపూర్11.15 PM
PVR గలేరియా-పంజాగుట్ట 10.00PM
PVR పివిఆర్-ఎర్రమంజిల్ 6.00PM
PVR పివిఆర్-మూసారంబాగ్ 1.55 PM
INOX జి.ఎస్.ఎమ్ - మదీనాగూడ 4.50PM
INOX సత్యనెక్లిస్ మాల్ కవాడిగూడ 1.35PM
ఎఎఎ-అమీర్‌పేట్ 4.50PM
ఏషియన్ స్క్వేర్ - ఉప్పల్ 1.50PM
మిరజ్ సినిమాస్-దిల్‌సుఖ్‌నగర్ 1.30 PM
విజయలక్ష్మీ - ఎల్‌బినగర్ 2.15 PM
జెపి ఎ/సి - చందానగర్ 10.40PM
ప్రసాద్-ఎన్‌టిఆర్ గార్డెన్స్
ఆర్.కె - బంజారాహిల్స్
ప్రిస్టిన్ ప్లేమ్స్ - గచ్చిబౌలి
ఐకాన్ - హైటెక్ సిటీ
ATRIUM మాల్ -గచ్చిబౌలి
ఎపిఐ ఎ/సి - మల్లాపూర్
లులు మాల్ - కూకట్‌పల్లి
CCPL - మల్కాజ్‌గిరి
డి.ఎస్.ఎల్ - ఉప్పల్
మంత్రామాల్ - అత్తాపూర్
సుధ - శాలిబండ
ఐనాక్స్ - బంజారాహిల్స్
మిరజ్ సినిమాస్ - ఐడిఎల్
మిరజ్ సినిమాస్ - చందానగర్
రాఘవేంద్ర-మల్కాజ్‌గిరి
లక్ష్మీనరసింహా - మియాపూర్
లక్ష్మీకళ - మూసాపేట్
ఎంఎం.పి.మాల్-కాచిగూడ
అశోక ఎ/సి-వై.జంక్షన్
ఎఎంఆర్-మౌలాలి
ఎఎంబి - గచ్చిబౌలి
ప్లాటినమ్ - అమీర్‌పేట్
ప్లాటినమ్ - గచ్చిబౌలి
ప్లాటినమ్ - మూసాపేట్
ప్లాటినమ్-గచ్చిబౌలి
ఎంకాన్పాట-అత్తాపూర్
సినీ స్క్వేర్ - ఉప్పల్
ఎపిఆర్ - కూకట్‌పల్లి
అపర్ణ సినిమాస్ - నల్లగండ్ల
షా - చింతల్
జెపి - చందానగర్
సినీప్లానెట్ ఎ/సి - కొంపల్లి
శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
ఎంకాన్పాట-అత్తాపూర్
రాధిక - కాప్రా
షా కాంప్లెక్స్ - చింతల్
ఎం.జె.ఆర్ - నారపల్లి
సినీస్క్వేర్ - ఉప్పల్
జిపిఆర్ - కూకట్‌పల్లి
ఏషియన్ రాధిక - కాప్రా
సినీప్లానెట్ ఎ/సి - కొంపల్లి
విజయలక్ష్మీ - ఎల్‌బినగర్
టివోలి - సికింద్రాబాద్
ఎపిఎంసి - దిల్‌సుఖ్‌నగర్
ఎంకాన్పాట-అత్తాపూర్
సినీ స్క్వేర్ - ఉప్పల్
ఎం.జె.ఆర్ - నారపల్లి
జిపిఆర్ - కూకట్‌పల్లి
ఏషియన్ రాధిక - కాప్రా
సినీప్లానెట్ ఎ/సి - కొంపల్లి
విజయలక్ష్మీ - ఎల్‌బినగర్
టివోలి - సికింద్రాబాద్
ఎపిఎంసి - దిల్‌సుఖ్‌నగర్
సినీస్క్వేర్ - ఉప్పల్
ఎం.జె.ఆర్ - నారపల్లి
సినీస్క్వేర్ - ఉప్పల్
షా కాంప్లెక్స్ - చింతల్
జెపి ఎ/సి - చందానగర్
వెంకటరామా-వరంగల్ | వెంకటేశ్వర - మహబూబ్‌నగర్ | పూర్ణిమ-రాయచూర్
పివిఆర్‌వేణు మాల్-నిజామాబాద్ | సంతరాజ్ ఎ/సి-సంగారెడ్డి | మంజునాథ-సింధనూర్
పివిఆర్‌సినిమాస్-ఆర్మూర్ | రామ70ఎంఎం ఎ/సి-వనపర్తి | కపకదుర్గ-గంగావతి
RUDRA CREATIONS THRU PARAMJYOTHI FILMS

హైదరాబాద్‌లో మ్యారియట్ జీసీసీ

హైదరాబాద్, అక్టోబర్ 3 (నమస్తే తెలంగాణ): అమెరికా కేంద్రంగా కార్యకలాపాలు అందిస్తున్న మ్యారియట్ హోటల్స్..హైదరాబాద్‌లో అత్యాధునిక టెక్నాలజీతో కూడిన గ్లోబల్ కెపాబిలిటీ సెంటర్(జీసీసీ)ని ఏర్పాటు చేయబోతున్నది. ఈ విషయాన్ని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు వెల్లడించారు. దేశంలో మొదటిసారిగా ఇక్కడే ఏర్పాటు చేయడానికి మ్యారియట్ ముందుకొచ్చిందన్న ఆయన.. వచ్చే ఏడాది మార్చిలోగా కార్యకలాపాలు ప్రారంభించే అవకాశం ఉందన్నారు. తొలి దశలో 300 మందికి ఉద్యోగ అవకాశాలు లభించనున్నాయి. మ్యారియట్ ద్వితీయ, తృతీయ శ్రేణి నగరాల్లో కూడా టెక్ యాక్సిలరేటరి సెంటర్లను ఏర్పాటు చేయడానికి ఆసక్తి కనబరుస్తున్నదన్నారు.

గ్రీన్ ఫార్మా సిటీలో కాలుష్యం ఉండదు...

ప్రభుత్వం ఏర్పాటు చేయబోయే ఫార్మా సిటీ పూర్తిగా పర్యావరణ హితంగా ఉంటుందని శ్రీధర్ బాబు తెలిపారు. అసలు కాలుష్యమే వెలువడని (జీరో పొల్యూషన్) పరిశ్రమలు ఉంటాయని చెప్పారు. కొద్దిపాటి రసాయన కాలుష్య వ్యర్థాలు ఉత్పత్తి అయినా ఆయా కంపెనీలే సొంత ట్రీట్‌మెంట్ ప్లాంట్లలో శుద్ధి చేసుకుంటాయని వెల్లడించారు. మరో పది రోజుల్లో ఎన్ని ఫార్మా కంపెనీలు వచ్చేది తెలుస్తుందని ఆయన వివరించారు.

సిమెంట్ ఉత్పత్తిని ఆపండి!

అంబుజా ప్లాంట్‌కు పీసీబీ ఆదేశాలు

దామరచర్ల, అక్టోబర్ 3: నల్లగొండ జిల్లా దామరచర్ల మండలం పరిధిలో ఉన్న అంబుజా సిమెంట్ కర్మాగారంపై పొల్యూషన్ కంట్రోల్ బోర్డు (పీసీబీ) చర్యలు చేపట్టింది. పీసీబీ అధికారులు గురువారం పరిశ్రమను తనిఖీ చేసి సిమెంట్ ఉత్పత్తిని నిలుపుదల చేయాలని ఆదేశాలు జారీ చేసినట్టు సమాచారం. కాలుష్యం నియంత్రణలో అంబుజా సంస్థ సరైన చర్యలు తీసుకోవడం లేదని స్థానికులు పరిశ్రమపై పలుమార్లు అధికారులకు ఫిర్యాదు చేశారు. ఈ క్రమంలోనే ప్లాంట్‌కు డస్ట్ క్లీనర్ లేక పొగగొట్టాల ద్వారా కాలుష్యం అధికంగా వస్తుండటంతో పరిశ్రమపై పీసీబీ చర్యలు తీసుకున్నట్టు చెప్తున్నారు.

కియా ఈవీ9.. ధర రూ.1.3 కోట్లు

న్యూఢిల్లీ, అక్టోబర్ 3: దక్షిణ కొరియాకు చెందిన ఆటోమొబైల్ సంస్థ కియా..దేశీయ మార్కెట్‌కు మరో ఈవీని పరిచయం చేసింది. ఈవీ 9 పేరుతో విడుదల చేసిన ఈ కారు ధర రూ.1.3 కోట్లుగా నిర్ణయించింది. ఇప్పటికే సంస్థ రూ.61 లక్షల విలువైన ఈవీ 6ని విక్రయిస్తున్న విషయం తెలిసిందే. విదేశాల నుంచి దిగుమతి చేసుకొని ఇక్కడ తయారు చేస్తున్నవి ఈ రెండు మాడళ్లు. దీంతోపాటు రూ.63.9 లక్షల ధర కలిగిన కార్నివాల్ లిమూసైన్ మాడల్‌ను కూడా అందుబాటులోకి తీసుకొచ్చింది. ఈ సందర్భంగా కియా ఇండియా ఎండీ, సీఈవో గ్వాంగూ లీ మాట్లాడుతూ...వచ్చే ఏడాది మాస్ సెగ్మెంట్‌లో తొలి ఈవీ కారును విడుదల చేయాలనుకుంటున్నట్లు చెప్పారు. 2030 నాటికి వార్షిక విక్రయాలు 4 లక్షల యూనిట్లు లక్ష్యంగా పెట్టుకున్న సంస్థ ఇందుకోసం మాస్ సెగ్మెంట్‌లో ఉన్న అవకాశాలను అందిపుచ్చుకోవాలని చూస్తున్నట్లు తెలిపారు.

జేఎల్, గ్రూప్ 4 ఫలితాలు ఇవ్వండి

- టీజీపీఎస్సీ, గాంధీభవన్ ముట్టడి
- దసరాలోపే భర్తీ చేయాలని అభ్యర్థుల డిమాండ్
- రెండేండ్లు దాటినా ప్రక్రియలో జాప్యంపై తీవ్ర నిరసన

హైదరాబాద్, అక్టోబర్ 3 (నమస్తే తెలంగాణ): జూనియర్ లెక్చరర్ (జేఎల్), గ్రూప్ 4 పరీక్షల తుది ఫలితాలను విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ పలువురు అభ్యర్థులు గురువారం హైదరాబాద్ నాంపల్లిలోని టీజీపీఎస్సీ కార్యాలయాన్ని ముట్టడించారు. అనంతరం గ్రూప్ 4 అభ్యర్థులు కాంగ్రెస్ రాష్ట్ర కార్యాలయమైన గాంధీభవన్‌ను కూడా ముట్టడించారు. ఆయా చోట్ల అభ్యర్థులు తుది ఫలితాల ప్రకటనలో జాప్యంపై తీవ్ర నిరసన వ్యక్తంచేశారు. జేఎల్ అభ్యర్థులు టీజీపీఎస్సీ కార్యాలయం ఎదుట బైఠాయించి ఆందోళనకు దిగారు. సత్వరమే ఫలితాలను ప్రకటించాలని, దసరా లోపే నియామకాలను పూర్తిచేయాలని అభ్యర్థులు డిమాండ్ చేశారు. టీజీపీఎస్సీ 2022లో జేఎల్ నోటిఫికేషన్‌ను విడుదల చేయగా, 2023లో పరీక్షలను నిర్వహించి, 2024లో సర్టిఫికెట్ వెరిఫికేషన్‌ను పూర్తిచేశారు. కేవలం తుది ఫలితాలను విడుదల చేయాల్సి ఉన్నది. డీఎస్సీ అభ్యర్థులతోపాటు తమకు ఎల్బీ స్టేడియంలో నియామకపత్రాలు ఇవ్వాలని అభ్యర్థులు డిమాండ్ చేశారు. అనంతరం టీజీపీఎస్సీ అడిషనల్ సెక్రటరీ సుమతిని కలిసి వినతిపత్రాన్ని సమర్పించారు. సర్టిఫికెట్ వెరిఫికేషన్ పూర్తయి 2 నెలలు దాటినా తుది ఫలితాల విడుదలలో జాప్యంపై గ్రూప్ 4 అభ్యర్థులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆందోళన చేస్తున్న అభ్యర్థులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.

గిరిజనులకు ప్రత్యేక వార్డులు ఏర్పాటుచేయాలి

వైద్యారోగ్యశాఖ మంత్రి దామోదర

హైదరాబాద్, అక్టోబర్ 3 (నమస్తేతెలంగాణ) : ప్రభుత్వ దవాఖానల్లో గిరిజనులకు ప్రత్యేక వార్డులు ఏర్పాటుచేసి గిరిజన భాష మాట్లాడే సిబ్బందిని నియమించాలని వైద్యారోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ అధికారులను ఆదేశించారు. ఐటీడీఏలు, గిరిజన ప్రాంతాల్లోని ప్రభుత్వ వైద్యశాలల్లో అందిస్తున్న సేవలపై గురువారం హైదరాబాద్‌లోని దామోదరం సంజీవయ్య సంక్షేమ భవన్‌లో అధికారులతో ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఐటీడీఏ పరిధిలో అవసరం మేరకు హెల్త్ సబ్‌సెంటర్లు, పీహెచ్‌సీలు, సీహెచ్‌సీలు ఏర్పాటు చేయాలని, ఇందుకు వెంటనే ప్రతిపాదనలు పంపించాలని సూచించారు. జిల్లా, ఏరియా దవాఖానలు, సీహెచ్‌సీల్లో డాక్టర్లు, సిబ్బంది కొరత లేకుండా చూడాలని వైద్య విధాన పరిషత్ కమిషనర్‌ను ఆదేశించారు. 108 వాహనాలు వెళ్లలేని ప్రాంతాల్లో బైక్ అంబులెన్స్‌లు ఏర్పాటుచేస్తామని మంత్రి చెప్పారు. సమావేశంలో గిరిజన సంక్షేమ శాఖ కార్యదర్శి శరత్, ఆరోగ్య శాఖ కార్యదర్శి క్రిస్టినా తదితరులు పాల్గొన్నారు.

WINNING THE AUDIENCE HEARTS నేడే చూడండి

దేవి 70 ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
11.00,2.30,6.00,9.30 (టికెట్ ధర: 175/-, 110/-, 55/-)
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND

మల్లికార్జున - కూకట్‌పల్లి 11.15,2.30,6.15,9.30 (టికెట్ ధర: 150/-, 100/-, 50/-)
మెగా 70 ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15,6.15,9.15 (టికెట్ ధర: 150/-, 100/-)
ఇంద్రనాగేంద్ర-కర్మన్‌ఘాట్ 11.00,6.00 (టికెట్ ధర : 150/-, 100/-)
సెన్సేషన్ ఎ/సి - ఖైరతాబాద్ 3.00(టికెట్ ధర: 235/-, 175/-,150/-, 50/-)
స్వప్న 35 ఎంఎం ఏ/సి-కాటేదాన్ 2.00, 9.00 (టికెట్ ధర: 150/-)
ఎంఎంబి ఎ/సి- గచ్చిబౌలి 9.50,1.00,4.20,7.45,10.45
ఎఎఎ సినిమాస్ - అమీర్‌పేట్ 10.05,1.05,7.35,10.45

ప్రసాద్ - ఎన్.టి.ఆర్.గార్డెన్స్ 10.00,4.25,10.45 PM
PVR ఆర్.కె-బంజారాహిల్స్ 4.20 PM
PVR సుధ-శాలిబండ 10.20 PM
PVR ఇన్‌ఆర్బిట్‌మాల్- మాదాపూర్ 1.25, 11.10 PM
PVR నెక్సస్ మాల్ - కూకట్‌పల్లి 2.15,7.50,11.10PM
PVR గలేరియా- పంజాగుట్ట 4.30, 11.05 PM
PVR పివిఆర్ - ఎర్రమంజిల్ 1.10,11.10 PM
PVR పివిఆర్ - మూసారంబాగ్ 1.00, 11.10 PM
PVR ప్రిస్టిన్ ప్లేమ్స్-గచ్చిబౌలి 1.35 PM
PVR ఐకాన్- హైటెక్ సిటీ 10.30 PM
PVR ATRIUM మాల్-గచ్చిబౌలి 7.50 PM
INOX లులు మాల్ - కూకట్‌పల్లి 4.10,11.15 PM
INOX CCPL- మల్కాజ్‌గిరి 4.50, 11.10 PM
INOX డి.ఎల్.ఎస్ - ఉప్పల్ 1.05,11.20 PM
INOX మంత్రామాల్ - అత్తాపూర్ 10.00,1.25,11.15 PM
INOX సుధ-శాలిబండ 10.20 PM
INOX ఐనాక్స్-బంజారాహిల్స్ 7.30
INOX జి.ఎస్.ఎమ్ - మదీనాగూడ 10.50, 7.30 PM
INOX ఎం.పి.మాల్-కాచిగూడ 7.15 PM
INOX సత్యనెక్లిస్ మాల్ - కవాడిగూడ 11.00, 7.30 PM
INOX అశోక ఎ/సి - వై.జంక్షన్ 1.00,7.25 PM
PVR PRISM మాల్-గచ్చిబౌలి 10.40
మిరజ్ - దిల్‌సుఖ్‌నగర్ 3.40 PM
మిరజ్ -బిడిఎల్ 4.00 PM
మిరజ్ -చందానగర్ 4.00
రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి 5.00 PM
లక్ష్మీనరసింహా- మియాపూర్ 4.00 PM
ఎఎంఆర్ - మౌలాలి 9.10,12.40,4.10,7.45,11.15
ప్లాటినమ్ - అమీర్‌పేట్ 10.30,1.30,10.45PM
లక్ష్మీకళ - మూసాపేట్ 2.45,6.15,9.40 PM
ప్రైమ్‌మాల్ - సనత్‌నగర్ 4.00,7.00 PM
ప్లాటినమ్-గచ్చిబౌలి 10.00,1.30,8.00,10.55PM
ఎంకాన్పాట-అత్తాపూర్ 1.40,7.30,10.45PM
సినీ స్క్వేర్ - ఉప్పల్ 10.30,1.40,4.35,7.45,10.55
జిపిఆర్ - కూకట్‌పల్లి 1.00,7.15 PM
ఎం.జె.ఆర్ - నారపల్లి 1.20,4.25,7.35PM
రాధిక-కాప్రా 1.30,7.25 PM
సినీప్లానెట్ ఎ/సి - కొంపల్లి 1.25,4.30,7.35,10.40
విజయలక్ష్మీ - ఎల్‌బినగర్ 1.50,7.45 PM
టివోలి - సికింద్రాబాద్ 1.50,7.45 PM
ఏపరంగ-దిల్‌సుఖ్‌నగర్ 2.00 PM
సినీస్క్వేర్ - ఆర్.సి.పురం 10.20,1.20,4.25,7.40,10.40
అపర్ణ సినిమాస్ - నల్లగండ్ల 1.20,10.45 PM
షా - చింతల్ 2.45 PM
జెపి-చందానగర్ 10.15,1.20,4.30,7.40,10.40
GLOBAL CINEMAS LLP

దసరా శుభాకాంక్షలతో...
ఈ నెల 10న
బ్రహ్మాండమైన విడుదల

సంధ్య 35 ఎంఎం ఎ/సి - ఆర్‌టిసి క్రాస్ రోడ్స్
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND

AMB ఎఎంబి ఎ/సి - గచ్చిబౌలి
ఎఎఎ ఎ/సి - అమీర్‌పేట్ లక్ష్మీకళ 70 ఎంఎం ఏ/సి- మూసాపేట్

PRASAD ప్రసాద్ - ఎన్.టి.ఆర్.గార్డెన్స్
PVR ఆర్.కె - బంజారాహిల్స్
PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట
PVR ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్
PVR నెక్సస్ మాల్ - కూకట్‌పల్లి
PVR గలేరియా - పంజాగుట్ట
PVR పివిఆర్ - ఎర్రమంజిల్
PVR పివిఆర్ - మూసారంబాగ్
PVR ప్రిస్టిన్ ప్లేమ్స్ - గచ్చిబౌలి
PVR ఐకాన్ - హైటెక్ సిటీ
PVR ATRIUM మాల్ -గచ్చిబౌలి
PVR ఎపిఐ ఎ/సి - మల్లాపూర్
Cinepolis లులు మాల్ - కూకట్‌పల్లి
Cinepolis CCPL - మల్కాజ్‌గిరి
Cinepolis డి.ఎల్.ఎస్ - ఉప్పల్
Cinepolis మంత్రామాల్ - అత్తాపూర్
Cinepolis సుధ - శాలిబండ
INOX ఐనాక్స్ - బంజారాహిల్స్
INOX జి.ఎస్.ఎమ్ - మదీనాగూడ
INOX ఎం.పి.మాల్ - కాచిగూడ
INOX సత్యనెక్లిస్ మాల్ - కవాడిగూడ
INOX అశోక ఎ/సి - వై.జంక్షన్
INOX PRISM మాల్ - గచ్చిబౌలి
మిరజ్ సినిమాస్ - దిల్‌సుఖ్‌నగర్
మిరజ్ సినిమాస్ - బిడిఎల్
మిరజ్ సినిమాస్ - చందానగర్
రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి
లక్ష్మీనరసింహా - మియాపూర్
AMB ఎఎంఆర్ - మౌలాలి
MOVIETIME ప్లాటినమ్ - అమీర్‌పేట్
MOVIETIME ప్లాటినమ్ - గచ్చిబౌలి
MOVIETIME ప్రైమ్‌మాల్ - సనత్‌నగర్
ASIAN ఎంకాన్పాట్ - అత్తాపూర్
ASIAN సినీ స్క్వేర్ - ఉప్పల్
ASIAN ఎం.జె.ఆర్ - నారపల్లి
GPR జిపిఆర్ - కూకట్‌పల్లి
ASIAN ఏషియన్ రాధిక - కాప్రా
ASIAN సినీప్లానెట్ ఎ/సి - కొంపల్లి
MULTIPLEX విజయలక్ష్మీ - ఎల్‌బినగర్
TIVOLI టివోలి - సికింద్రాబాద్
ASIAN శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
ASIAN సినీ స్క్వేర్ - ఆర్.సి.పురం
అపర్ణ సినిమాస్ - నల్లగండ్ల
షా కాంప్లెక్స్ - చింతల్
జెపి ఎ/సి - చందానగర్
మరియు మీ అభిమాన థియేటర్లలో -GLOBAL CINEMAS LLP

సీనియర్ జర్నలిస్ట్ చిలుక ప్రవీణ్‌పై దాడి

- బాధితుడిని పరామర్శించిన ఎమ్మెల్యే జగదీశ్‌రెడ్డి

ఖైరతాబాద్, అక్టోబర్ 3 (నమస్తే తెలంగాణ): ప్రభుత్వానికి వ్యతిరేకంగా వార్తలు ప్రసారం చేస్తున్నారనే అక్కసుతో సీనియర్ జర్నలిస్ట్ చిలుక ప్రవీణ్‌పై గుర్తు తెలియని దుండగులు గురువారం దాడి చేశారు. ఈ దాడి కాంగ్రెస్ మూకల పనేనని ఆరోపణలు వస్తున్నాయి. నగరం నడిబొడ్డున, ప్రగతి భవన్‌కు కూతవేటు దూరంలో ఈ దాడి జరగడం గమనార్హం. పంజాగుట్ట మొన్నప్ప జంక్షన్ సమీపంలో సీనియర్ జర్నలిస్ట్ చిలుక ప్రవీణ్ 'యూ' న్యూస్ పేరుతో యూ ట్యూబ్ చానల్ నిర్వహిస్తున్నాడు. గురువారం ఉదయం న్యూస్ చదివి స్నేహితుడు అజయ్‌తో కలిసి టిఫిన్ చేసేందు కు నడుచుకుంటూ వెళ్తున్నాడు. ఇంతలో 10-12 మంది గుర్తుతెలియని వ్యక్తులు వచ్చి 'నీవే కదా చిలుక ప్రవీణ్' అంటూ ప్రశ్నించారు. అవుననే సరికి అతనిపై వి రుచుకుపడ్డారు. 'నువ్వు మారవారా?' అంట